
# కామారెడ్డి ఓటర్ల సంఖ్య

# 6,61,163



- మహిళా ఓటర్లే అధికం
- 30 నుంచి 39 ఏండ్ల పైబడిన వారే ఎక్కువ..
- 120 ఏళ్లు దాటిన వారు 251 మంది
- ఈ నెలాఖరు వరకు కొనసాగనున్న ఓటు హక్కు నమోదు ప్రక్రియ

కామారెడ్డి, అక్టోబర్ 12 : ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం లాంటిది. దేశాభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసేవారిని ఎన్నుకోవడానికి ఓటు ఒక చక్కటి మార్గంగా పనిచేస్తుంది. ఓటు హక్కును పొందడానికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులే. అర్హులైన వారు ఓటు హక్కు పొందడానికి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. చదువుకున్న యువత సకాలంలో ఓటు హక్కు పొందితే దీనికి మరింత సార్థకత చేకూరుతుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందేలా ఎన్నికల సంఘం కృషి చేస్తున్నది. దేశంలో పార్లమెంట్, శాసనసభలకు ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 1980 వరకు వయోజనుల ఓటు హక్కు 21 ఏండ్లుగా ఉండేది. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఓటుహక్కును 18 ఏండ్లకు కుదించారు.అప్పటి నుంచి 18 ఏండ్లకు ఓటు హక్కు కల్పించింది రాజ్యాంగం. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వచ్చింది.

### జిల్లావ్యాప్తంగా 6,61,163 ఓటర్లు..

కామారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం తుది జాబితాను విడుదల చేసింది. తుది జాబితాలో 6,61,163 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 3,21,104, స్త్రీలు 3,40,022 మంది ఉన్నారు. ఇతరులు 37 మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పటికే కొత్త ఓటర్లు ఓటు హక్కు నమోదుకు ఈ నెల 31వ తేదీ వరకు ఎన్నికల సంఘం గడువు విధించింది. నామినేషన్ల స్వీకరణకు పది రోజుల ముందు వరకు ఓటర్లు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తుది జాబితాను ఓటర్ల వయస్సుల వారీగా విశ్లేషిస్తే.. మధ్య వయస్సు వారే ఎన్నికల్లో కీలకం కానున్నారు.

### యువ ఓటర్లే కీలకం..

జిల్లావ్యాప్తంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ మూడు నియోజకవర్గ యువ ఓటర్లు కీలకం కానున్నారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఓటర్లు 20,380 మంది, 20 నుంచి 29 సంవత్సరాల వయస్సు ఓటర్లు 1,37,463, 30 నుంచి 39 సంవత్సరాల ఓటర్లు 1,85,553, 40 నుంచి 49 వయస్సు ఓటర్లు 1,22,682, 50 నుంచి 59 వయస్సు ఓటర్లు 96,330, 60 నుంచి 69 వయస్సు ఓటర్లు 13,394, 70 నుంచి 79 వయస్సు ఓటర్లు 30,879, 80 నుంచి 89 వయస్సు ఓటర్లు 7,559 మంది, 90 నుంచి 99 వయస్సు ఓటర్లు 1,219, 100 నుంచి 109 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు 61 మంది ఓటర్లు, 120 ఏండ్లు పైబడిన వారు 251 మంది ఉన్నారు. ఇందులో కామారెడ్డి నియోజకవర్గంలో 234 మంది ఓటర్లు, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 16 మంది ఓటర్లు, జుక్కల్ నియోజకవర్గంలో ఒకరు ఉన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 6,61,163 ఓటర్లు ఉన్నారు.

### 30 ఏండ్లు దాటిన ఓటర్లలో మహిళలే అధికం...

జిల్లావ్యాప్తంగా 30 నుంచి 39 ఏండ్లు దాటిన ఓటర్లలో అధికంగా మహిళలే ఉన్నారు. ఇందులో మొత్తం 66,189 మంది ఓటర్లు ఉండగా.. 32,230 ఓటర్లు,మహిళలు 33,953 మంది ఉన్నారు. 18–19 ఏండ్ల మధ్య పురుషులు 12,039 మంది, మహిళలు 8,339 మంది ఓటర్లు ఉన్నారు. 120 ఏండ్లు దాటిన ఓటర్లలో పురుషులు 115 మంది, మహిళలు 135 మంది, ఇతరులు ఒకరు ఉన్నారు.

## నాలుగు నియోజకవర్గాలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జీలు

### టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి కేటీఆర్

నిజామాబాద్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ప్రజలంతా బ్రహ్మరథం పడుతారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 54 నియోజకవర్గాలకు ఎన్నికల క్యాంపెయిన్ ఇన్‌చార్జిలను నియమించారు. ఇందులో భాగంగా వారందరితో టెలీ కాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో గడిచిన పదేండ్ల కాలంలో ఎనలేని అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజల కండ్ల ముందే కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తున్నదని, ఇదంతా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ సంచలనమైన విజయాన్ని నమోదు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పథకాలతో లబ్ధిపొందిన వారందరినీ కలుసుకోవాలని సూచించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో నాలుగు నియోజకవర్గాలకు తొలి విడుతలోనే చోటు దక్కింది. సీఎం కేసీఆర్ పోటీచేస్తున్న కామారెడ్డి నియోజకవర్గానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డితో పాటు మంత్రి కేటీఆర్ ఇన్‌చార్జిలుగా వ్యవహరించనున్నారు. నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎల్లారెడ్డికి మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ ఇన్‌చార్జిలుగా పని చేయనున్నారు.

## 16న అప్రెంటిస్‌షిప్ మేళా

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 12 : నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలోని ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్ షిప్ మేళాను ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ కె.శాంతారాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్‌డీఈ, సీఈఅండ్‌టీ – హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఐటీఐ పాసైన అభ్యర్థులకు ఉదయం 10 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు http://apprenticeshipindia.org వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఈలనె 16న ఉదయం 10 గంటలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ కె.శాంతారాం –9440435887 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సంప్రదించాలని తెలిపారు.

## డీసీసీబీలో పలువురికి ఉద్యోగోన్నతి



డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డితో ఉద్యోగోన్నతి పొందిన ఉద్యోగులు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 12 : డీసీసీబీలో ప్రతిభ కనబర్చిన పలువురికి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు హెచ్ఆర్ పాలసీ నిబంధనలకనుగుణంగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్లుగా విధులు నిర్వహిస్తున్న నలుగురికి మేనేజర్లుగా, 32 మంది క్లర్క్‌లకు అసిస్టెంట్ మేనేజర్లుగా ఉద్యోగోన్నతి కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన వారికి డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి గురువారం ప్రమోషన్ ఆర్డర్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో గజానంద్, ప్రొఫెషనల్ డైరెక్టర్ భూషణ్‌రెడ్డి, టీఎస్ సీఏబీ ఏజీఎం సురేశ్ పాల్గొన్నారు.

## అంకాపూర్‌ను సందర్శించిన మహబూబాబాద్ రైతులు



అంకాపూర్‌లో పంటలను పరిశీలిస్తున్న మహబూబాబాద్ జిల్లా రైతులు

ఆర్మూర్, అక్టోబర్ 12 : నాబార్డ్ సహకారంతో స్పందన సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం, తొర్రూర్ మండలం ప్రతాపరుద్ర శ్రేయోభిలాషి ఆకీరు, సమృద్ధి రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులు గురువారం ఆర్మూర్ మండలంలోని అంకాపూర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అంకాపూర్ గురడిరెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు కేకే భాజన్న.. మహబూబాబాద్ రైతులను గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లారు. వారు పండిస్తున్న పంటల గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో స్పందన సర్వీసెస్ సొసైటీ కార్యదర్శి సోమయ్య, రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలు

# సమన్వయంతో పనిచేయాలి

- కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పిలుపు



భిక్కనూర్‌లో కార్యకర్తలతో మాట్లాడుతున్న కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

దోమకొండ/ కామారెడ్డి, అక్టోబర్ 12 : ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సీఎం కేసీఆర్‌కు భారీ మెజారిటీ తేవాలని పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, భిక్కనూర్, బీబీపేట్ మండలాల్లో కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. దోమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయనను జడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్‌చార్జి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీచేయడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. కామారెడ్డి అభివృద్ధిలో రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందుతుందన్నారు. ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ కృషితో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని అన్నారు. కేసీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, సర్పంచ్ నల్లపు అంజలీశ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ నాగరాజురెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గసభ్యుడు శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి బుర్రి రవి, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.